RNI NO: APTEL/2014/

# నవతరం

తెలుగు దిన పత్రిక

RIGHT TO INFORMATION FOR PUBLIC WELFARE
ప్రజా సంక్షేమం

ఎడిటర్:శిరిగిరి వరదరాజు

శనివారం
26/09/2026

అనకాపల్లి జిల్లా బ్యూరో ఇంచార్జ్ : యస్ .గణేష్




## సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై సుప్రీంలో పిల్





డిల్లి ; సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పై విచారణ జరపాలని సుప్రీంకోర్టులో పిటిషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఎస్ఐఆర్‌లో అవకతవకలు, ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడ్డారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఏకపక్షంగా ఫారం 6లో మార్పులను ఇద్దరు ఎన్నికల కమిషనర్లు వ్యతిరేకించిన నేపథ్యంలో విచారణ జరపాలని పిటిషన్‌లో అభ్యర్థించారు. జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాల వల్ల అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కు కోల్పోయారని పిటిషనర్ పేర్కొన్నారు.మరోవైపు, జ్ఞానేశ్ కుమార్‌ను బాధ్యతల నుంచి తొలగించేందుకు లోక్‌సభ, రాజ్యసభలో తీర్మానం చేయాలని కోరుతూ త్వరలోనే ప్రతిపక్షాలు మరోసారి నోటీసు ఇవ్వనున్నట్లు సమాచారం. జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలంటూ ప్రతిపక్షాలు చేస్తున్న మూడో ప్రయత్నమిది కావడం గమనార్హం. న్యాయ నిపుణుల అభిప్రాయం తీసుకుని రూపొందించే ఈ నోటీసును వచ్చే వారం పార్లమెంట్ ఉభయ సభల్లో అందజేసే అవకాశాలున్నాయని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి.ఇద్దరు కమిషనర్లు లేవనెత్తిన అభ్యంతరాలను పట్టించుకోకుండానే ప్రధాన ఎన్నికల కమిషనర్, స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ప్రచురించిన పరిశోధనాత్మక కథనం దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపిన సంగతి తెలిసిందే. గత పది నెలల కాలంలో ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషీలు మొత్తం 14 సార్లు వివిధ నిర్ణయాలపై తమ అభ్యంతరాలను లిఖితపూర్వకంగా వ్యక్తం చేశారని, అనధికారిక, అక్రమ ఉత్తర్వులంటూ తెలిపినప్పటికీ ఆ నిర్ణయాలు అమలయ్యాయని ఈ కథనం ఆరోపించింది.

## ఏపీలో ధాన్యం సేకరణపై కీలక నిర్ణయం.

### రైతుల కష్టాలకు చెక్ - మంత్రి కీలక ఆదేశాలు

**ఏపీలో ధాన్యం సేకరణ ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం కీలక నిర్ణయం తీసుకుంది. రైతుల నుంచి ధాన్యం సేకరణ, గోనె సంచుల అమ్మకం, మిల్లర్ల ఎంపిక, రవాణా విధానాలు, బియ్యం సరఫరాపై కీలక ఆదేశాలు జారీచేశారు. మంత్రి నాదెండ్ల మనోహర్ ఏపీలో ధాన్యం సేకరణకు సంబంధించి సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టేందుకు అధికారులు, సహకార సంఘాల ప్రతినిధులు చిత్తశుద్ధితో పనిచేయడం ముఖ్యమని మంత్రి సూచించారు.**

**ఏపీలో రైతుల నుంచి ధాన్యం సేకరణకు సన్నాహాలుకీలక సమీక్ష నిర్వహించిన మంత్రి నాదెండ్ల మనోహర్రాష్ట్రానికి సేకరణ, గోనె సంచులు, రవాణా, మిల్లర్లపై ఆదేశ్**



ఆంధ్రప్రదేశ్‌లో ధాన్యం సేకరణకు ప్రభుత్వం భారీగా సిద్ధమైంది. అధిక వర్షాల నేపథ్యంలో నిల్వఉన్న ధాన్యంపై రాష్ట్రంలో సర్వత్రా సేకరణ చేయాలని అధికారుల ముందు నాదెండ్ల మనోహర్ సమీక్షించారు. ధాన్యం సేకరణ కార్యకలాపాలు సకాలంలో సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు కార్యకలాపాల ప్రణాళికను చర్చించారు. నవంబర్ 1 నుంచి ధాన్యసేకరణ ప్రారంభిస్తామని మంత్రి మనోహర్ తెలిపారు. ధాన్యం సేకరణ వ్యాపార బాధ్యతే కాకుండా.. రైతులకు న్యాయం చేసే ఒక ముఖ్యమైన కార్యక్రమంగా భావించాలని మంత్రి మనోహర్ రైతులకు భరోసా ఇచ్చారు.గన్నీ బ్యాగుల బాధ్యత కలెక్టర్లపైనే ఉందని మంత్రి మనోహర్ స్పష్టం చేశారు. ఒకేసారి అధికారుల ఆమోదంతో పాటు మీడియా భాగస్వామ్యం నియమించాలన్నారు. 31 వేల హార్వెస్టర్లతో ధాన్యం సేకరణ వినియోగిస్తున్నామన్నారు. ఈసారి ధాన్యం సేకరణకు నూతన విధానంగా గుంటూరు తరహాలో ప్రత్యేకత తీసుకొచ్చామన్నారు. మిల్లర్ల నియామకం రైతులకు చేరువయ్యేలా చేయాలన్నారు. తద్వారా మొత్తం 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని అంచనా వేస్తున్నామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 2619 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి మనోహర్ తెలిపారు. ఈ ఏడాది ధాన్యం సేకరణ కోసం 6.1 కోట్ల గోనె సంచులను సిద్ధం చేశామని, రైతుల భారాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతులకు త్వరగా డబ్బు చెల్లింపులు జరిగేలా చూస్తామని, జిల్లా సివిల్ సప్లైస్ అధికారులు తెప్పించాలని, జిల్లా సివిల్ సప్లైస్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. రాష్ట్రంలో సేకరణ గురించి ఏదైనా సందేహాలు, ఫిర్యాదుల కోసం సమాచారం అందించేందుకు 1967 టోల్ ఫ్రీ నంబర్, జిల్లా కలెక్టర్లతో కూడా సంప్రదించే ఏర్పాటు చేయాలని సూచించారు.

## భాగస్వామ్య సదస్సు




అమరావతి: విశాఖపట్నంలో నవంబరు 12, 13 తేదీల్లో నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సు 'వ్యాపార, సాంకేతిక, విశ్వసనీయత, నాయకత్వ ఆలోచనలు (ట్రేడ్, టెక్నాలజీ, ట్రస్ట్, టాక్ లీడర్‌షిప్) ప్రధాన థీమ్‌గా నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.సచివాలయంలో బుధవారం డిస్ట్రిక్ట్ కార్డ్ ముందసులో ఆలోచనల రీతి కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించామన్నారు. వివిధ దేశాల దౌత్యవేత్తలు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. విశాఖ భాగస్వామ్య సదస్సు-2026 ఏర్పాట్లపై సీఎం సచివాలయంలో గురువారం ఉన్నతాధికారులతో సమీక్షించారు. జిల్లాలోని పారిశ్రామికవేత్తల్లో స్ఫూర్తి నింపడంతో పాటు ఏపీ బ్రాండింగ్ మరింత పెంచేలా భాగస్వామ్య సదస్సు నిర్వహించాలి. సదస్సు సన్నాహకంలో భాగంగా విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, అనంతపురం, తిరుపతిల్లో ప్రాంతీయ సదస్సులు నిర్వహించాలి. స్టార్టప్‌లకు పెట్టుబడులు పెట్టే వారి కోసం విశాఖపట్నం పార్టీ టౌన్‌లో విధానాన్ని ప్రవేశపెట్టాలి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ప్రాంతీయ సమావేశాలకు అనుసంధానం చేయాలి అని సూచించారు.ఆంధ్రప్రాస్త్రాగా తీర్మిద్దీలా..* భాగస్వామ్య సదస్సుకు ముందే మరో 30 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపన జరిగేలా కార్యాచరణ రూపొందించాలి. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు స్టార్టప్ ఆలోచనలు చేసేలా ప్రాంతీయ సదస్సులు ఉండాలి. ఇన్వెస్ట్ కర్నూలు తరహా కార్యక్రమాలు అన్ని జిల్లాల్లో నిర్వహిస్తే పెట్టుబడులకు మరింతగా ఆకర్షింపవచ్చు.

## అందుకే.. మట్టి విగ్రహాలు పెట్టాలనేది!



ప్రకాశం జిల్లా కొత్తపట్నం సముద్ర తీరంలో ఇప్పటివరకు 500 పైగా వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఇవన్నీ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ [పీఓపీ], హానికర రంగులతో తయారు చేసినవే. దీంతో ఆ విగ్రహాలు కరగకుండా తీరంలోనే ఇలా ఉండిపోయాయి. మట్టి విగ్రహాలైతే ఈ పాటికి కరిగిపోయేవి. పీఓపీ విగ్రహాల వ్యర్థాలతో సముద్రపు నీరు రంగు మారింది.

## లోతట్టు ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షణ ఉండాలి : పవన్

అమరావతి: 'కాకినాడ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నందున యంత్రాంగం మరో రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలి. వానలు పూర్తిగా తగ్గేవరకు జాగ్రత్తలు తీసుకోవాలి. లోతట్టు ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షణ ఉండాలి. అవసరమైతే ముంపు ప్రాంతాల ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి' అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు.గురువారం ఆయన కాకినాడ జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ తో ఫోన్లో మాట్లాడి అక్కడి పరిస్థితులు తెలుసుకున్నారు. 'రెండు రోజుల్లో జిల్లా వ్యాప్తంగా 117.6 మి.మీ. వర్షపాతం నమోదైంది. 15 చోట్ల రోడ్లపై చెట్లు కూలడంతో అగ్నిమాపక సిబ్బంది సహకారంతో వాటిని తొలగించాం. ప్రాథమిక అంచనాల మేరకు జిల్లాలో 1,885 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లింది' అని కలెక్టర్ ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి 24 గంటలూ



పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. వర్షాలు తగ్గిన వెంటనే పంట నష్టం వివరాలపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు.

నవతరం

శనివారం
26/09/2026

## అచ్యుతాపురం మండల పరిషత్ ఆఫీసులో నెలకొన్న

# పండుగ వాతావరణం




## యమ్.జగన్నాపురం ఎం.పీ.టీ.సీ కి ఘనంగా వీడ్కోలు

అనకాపల్లి జిల్లా బ్యూరో ఇంచార్జ్ సెప్టెంబర్ 26 నవతరం: అచ్యుతాపురం మండల పరిషత్ లో ఎం.పీ.టీ.సీ వీడ్కోల సభ ఘనంగా జరిగింది.యమ్.జగన్నాధపురం, ఎం.పీ.టీ.సీ రావి నాగలక్ష్మి శోభన్ బాబు లను ఘనంగా సత్కరించారు.వారు 5సంవత్సార కాలంలో ప్రజవకు ఎపుడూ అందుబాటులో ఉంటూ ఎనలేని సేవలు అందించారని పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్, ఎం.పీ.పీ కోణ బుజ్జి, జెడ్ పి టి సి నర్మాల కుమార్ తదితరులు పాల్గొన్నారు. సిగ్మెంట్ నాలుగు గ్రామాల(జగన్నాధపురం,నరేంపురం,ఉప్పవరం,మల్లవరం) వైసిపి పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేవరాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సెకండ్ మెడికల్ ఆఫీసర్ పోస్ట్ ను తక్షణమే భర్తీ చేయాలి!

### డి వెంకన్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



అనకాపల్లి జిల్లా బ్యూరో ఇంచార్జ్ సెప్టెంబర్ 26 నవతరం దేవరాపల్లి, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో సెకండ్ మెడికల్ ఆఫీసర్ పోస్టును తక్షణమే భర్తీ చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న డిమాండ్ చేశారు శుక్రవారం ఆయన ప్రకటన విడుదల చేశారు దేవరాపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంను 2005 సంవత్సరంలో రోగులకు మేరుగైన వైద్యం అందించడం 24 గంటల ఆసుపత్రిగా అప్ గ్రేట్ చేసి కొంతకాలం ఇద్దరు డాక్టర్లు తో వైద్య సేవలు అందించడం జరిందన్నారు తరువాత డాక్టర్లు కొరత వల్ల ఒక్క డాక్టర్ తో కొంతకాలం నడి చిందన్నారు గత ప్రభుత్వం ఆదికారంలోకి వచ్చిన తరువాత ఇద్దరు డాక్టర్లు ను ఎర్పాటు చేయడం జరిందన్నారు జరిగిందన్నారు ప్రస్తుతం రెండో మెడికల్ ఆఫీసర్ బదిలీ పై వెళ్లి పోవడం వల్లన రోగులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని పేర్కొన్నారు దేవరాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రధానంగా గిరిజన ప్రాంతం గిరిజన గ్రామాల సంఖ్య ఎక్కువగా ఉండటం వల్ల గిరిజనులు దూర ప్రాంతాల నుండి వచ్చి వైద్యం చేయించుకుని వెళ్తు ఉంటారని తెలిపారు రాత్రిపూట డాక్టర్లు ఆరోగ్య కేంద్రంలో ఉండక పోవటం వలన గిరిజనులతో పేద మధ్య తరగతి ప్రజలు తో పాటు గర్భిణీ స్త్రీలు ముసలి వారు చిన్న పిల్లలు పాము కాటు గురైన వాళ్ళు అనేక మంది ఇబ్బందులు పడు తున్నారని తెలిపారు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి పక్కా బిల్డింగులు నిర్మించిన డాక్టర్లు వైద్య సిబ్బంది సరిపడా లేక పోవడం వల్లన చినపాటి రోగులకు కూడా అనకాపల్లి విశాఖపట్నం చోడవరం ప్రైవేట్ హాస్పటల్ కు ఆశ్రమిం చవలసి వస్తుందని తెలిపారు ప్రధానంగా వాలాబు చింతలపూడి గర్సింగి తామరబ్బా పంచాయతీల్లో సుమారుగా 48 గిరిజన గ్రామాల్లో గిరిజనులు నివాసం ఉన్నారని వారందరూ ఇదే ఆసుపత్రి పై ఆధారపడి వైద్యం చేయించు కుంటున్నారని తెలిపారు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వైద్యం పట్ల పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని తెలిపారు గ్రామాల్లో సభ సెంటర్లో గతంలో మందులు పుష్కలంగా ఉండేవని ప్రస్తుతం మందులు కొరత తీవ్రంగా ఉందన్నారు అవసర మైన మందులు అందు బాటులో ఉండటం లేదన్నారు దీంతోపాటు అనంతగిరి మండలానికి చేందిన నాలుగు పంచాయతీ లకు చేందిన ఆదివాసీ లు దేవరాపల్లి కి ముఖ ద్వారం గా ఉండడం వలన అనాలుగు పంచాయ తీలకు చేందిన గిరిజనులు కూడా ఆసుపత్రి పై అదార పడి గర్భిణీ స్త్రీలు రాత్రి పూటలా వచ్చి వైద్యం చేయించు కుంటున్నారని తెలిపారు ఇంత ప్రాముఖ్యత కలి గినటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్లక్ష్యం చేయడం తగదన్నారు తక్షణమే సెకండ్ మెడికల్ ఆఫీసు పోస్ట్ తో పాటు వైద్య సిబ్బంది మందులు కొరతను నివారిందు స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి చర్యలు తీసుకో వాలని, లేదంటే సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద అందోన చేస్తామని స్పష్టం చేశారు,

## గోవాడ చెరకు రైతులకు శుభవార్త



గోవాడ చక్కెర కర్మాగారానికి గానుగాట నిమిత్తం 2024-25లో చెరకు సరఫరా చేసిన రైతులకు బకాయి పడిన రూ. 28.43 కోట్లు సీఎం చంద్రబాబు నాయక త్వంలోని కూటమి ప్రభుత్వం చెల్లించేందుకు నిర్ణయిం చినట్లు ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీర్మా నించారన్నారు. ఈ నగదు గ్రాంటు రూపంలో విడుదల చేస్తారని చెప్పారు. ఈ విషయాలను ఎమ్మెల్యే రాజు విజయవాడ నుంచి స్థానిక విలేకరులకు తెలియ జేశారు. తాను ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారని అన్నారు. 2024-25 గానుగాట కాలంలో కర్మాగారం 1.10 లక్షల టన్నుల చెరకు గానుగ చేసింది. టన్నుకు రూ. 3,150 చొప్పున రైతులకు చెల్లించాలి. ఇప్పటికి రూ. 5.8 మాత్రమే కోట్లు చెల్లించారు. మిగిలిన రూ. 28.43 కోట్లు విడుదల చేసేందుకు ముందుకు రావడంతో 10,512 మంది రైతుల ఖాతాలకు నిధులు జమ కానున్నాయని ఎమ్మెల్యే చెప్పారు. ఈ విషయంలో వెంటనే స్పందించినందుకు సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, ఎంపీ సి.ఎం. రమేష్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు చెప్పారు.

## ఎస్.సి కార్పొరేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్

విశాఖపట్నం మరియు అనకాపల్లి జిల్లా లో ఉన్న ఎస్.సి నాయకులకు & ఎస్.సి యువతి/యువకులకు తెలియజే యునది ఏమనగా!మనకి ఎస్.సి కార్పొరేషన్ విభిన్న ట్రైనింగ్ ప్రోగ్రామ్,. నర్సింగ్ కోర్సులు కొరకు మరియు సెంట్రల్ లోన్స్ ఉన్నాయి కావున, వాటి కోసం మేము మీకు ఒక అవగాహన సదస్సు ప్రోగ్రామ్ ద్వారా తెలియజేయచే స్తునాము.1. సెంట్రల్ పథకాలు లోన్స్ కొరకు అప్లై చేయడం.2. మీరు ఎవరైతే ఎస్.సి యువతి యువకులకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కొరకు అప్లై చేసుకొన్నారు, వాళ్ళ దరఖాస్తు కొరకు ట్రైనింగ్ ప్రారంభం కొరకు.3. అమరాజ బ్యాటరీలు కంపెనీ లో మన వాళ్ళు జాబ్ చేయుట కొరకు.4. మన ఎస్.సి లో ఎవరైనా కోల్డ్ స్టోరేజ్ షాప్ కొరకు లోన్ ఇస్తాము దాని కొరకు.5. ఎస్.సి యువతులు నర్సింగ్ అభ్యర్థులు ఉన్న వారు విదేశాల్లో జాబ్ చేయుటకు కొరకు.6. ఎస్.సి అభ్యర్థులకి ఎవరికైనా భూమి ఉన్న యెడల వారికి అగ్రికల్చర్ డ్రోన్స్ ఒక గ్రూప్ గా ఇవ్వడానికి కొరకు.7. MSME ద్వారా పథకాలు అప్లై చేసు కోవడానికి కొరకు.పై ఏడు (7) పథకాలు మన ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఈడి గారు ఒక అవగాహన సదస్సు ప్రోగ్రామ్ పెట్టీ వివరిస్తారు. కావున, ఎవరైతే అప్లై చేసుకున్నారో లేదా అప్లై చేసుకోవాలి అనుకుంటే వాళ్ళ అందరు కూడా తేదీ.26.09.2026న అనగా శనివారం ఉదయం 10.00Am గంటలకు ఎస్.సి కార్పొరేషన్ కార్యాలయం, బుద్ధ భవన్, మీటింగ్ హాల్ , Mvp Colony, Visakhaptanam వద్దకు అందరు రావాల్సింది కోరుచున్నాము. మీరు హాజరు అవ్వడం వలన మీకు ప్రతి విషయం చాలా క్షుణ్ణంగా తెలుస్తుంది. కావున దయచేసి ప్రతి ఒక్కరు కూడా ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కోరుచున్నాము.మీకు ఏదైనా డౌట్ ఉన్న యెడల ఆఫీస్ కార్యాలయం నంబర్స్ కాంటాక్ట్ చేయవచ్చు.1.83175598172.9866386567From SC Corporation Visakhapatnam & Anakapa-lalli 🙏

## •అక్టోబర్ 1 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు • 5న లాటరీ



అనకాపల్లి జిల్లా బ్యూరో ఇంచార్జ్ సెప్టెంబర్ 26 నవతరం తుమ్మపాల/అనకాపల్లి టౌన్ : జిల్లాలో 2026-27 సంవత్సరానికి మద్యం దుకాణాల కేటా యింపునకు సంబంధించి 39 షాపులకు నోటిఫి కేషన్ విడుదలైందని జిల్లా ఎక్సైజ్ అధికారి సుధీర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న 155 మద్యం దుకాణాల కాలపరిమితి ఈ నెల 30తో ముగియనుందని, వీటిలో 140 ఓపెన్ కేటగిరీ, 15 గీత కులాలకు కేటాయించిన దుకాణాలు ఉన్నాయన్నారు. అక్టోబరు 1 నుంచి 2027 సెప్టెంబరు 30 వరకు దుకాణాలను రెన్యువల్ చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. రెన్యువల్ కోసం ప్రభుత్వం నిర్దేశించిన గడువు సెప్టెంబర్ 23వ తేదీ రాత్రి 12 గంటలతో ముగిసిందన్నారు. ఈ అవకాశాన్ని 122 మంది దుకాణ యజమానులు వినియోగించుకు న్నారన్నారు. వీటిలో 107 ఓపెన్ కేటగిరీ, 15 గీత కులాలకు కేటాయించిన దుకాణాలు ఉన్నాయని పేర్కొన్నారు.39 దుకాణాలకు కొత్తగా నోటిఫికేషన్రె న్యువల్ చేసుకోని 33 ఓపెన్ కేటగిరీ దుకాణాలు, గత లీజు సంవత్సరంలో సరెండర్, రద్దు చేసిన 6 ఓపెన్ కేటగిరీ దుకాణాలు కలిపి మొత్తం 39 దుకాణాలకు గురువారం నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు. మద్యం దుకాణాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ గురువారం నుంచే ప్రారంభ మైందని, అక్టోబరు 1వ తేదీ అర్ధరాత్రి 12 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఆన్‌లైన్ దరఖాస్తు వెబ్‌సైట్ ( [illegible] ) ద్వారా దరఖాస్తు చేసుకో వాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ పూర్తయిన అనంతరం అక్టోబరు 5న ఉదయం 8 గంటలకు అనకాపల్లి గుండాల జంక్షన్‌లోని ఎస్.ఆర్.శంకరన్ మీటింగ్ కాంప్లెక్స్‌లో లాటరీ ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు.

నవతరం

శనివారం
26/09/2026

# మావోయిస్టు సభ్యులు తిరిగి పదవ తరగతి ఉత్తీర్ణత







విద్య వైపు అడుగు కొత్త జీవితానికి పునాది2025 అక్టోబర్ 15 తర్వాత ఉద్యమ జీవితం నుంచి బయటకు వచ్చిన వారిలో విద్యను తిరిగి అభ్యసించాలనే ఆలోచన క్రమంగా బలపడింది. దానికి ఒక ముఖ్యమైన ప్రేరణ ఒడిశాలోని ఉదంతి ప్రాంతంలో డీవీసీఎంగా పనిచేసి గరియాబంద్‌లో లొంగిపోయిన హర్యానాకు చెందిన సునీల్ అనుభవం. ఆయన చొరవతో పదో తరగతి పరీక్షకు సిద్ధమై 2026 మార్చిలో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు. ఆయనతో పాటు మరికొందరు కూడా పరీక్షలు రాసి ఉత్తీర్ణులయ్యారు. ఈ ఫలితం బయటకు వచ్చిన వారికి ఒక స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది. కోల్పోయిన విద్యను తిరిగి పొందడం సాధ్యమే.దాని తర్వాత కనీస విద్యార్హతల ప్రాధాన్యత మరింత స్పష్టమైంది. బయట కొత్త జీవితాన్ని నిర్మించుకోవాలంటే అనేక ఉపాధి అవకాశాలకు ఏడో తరగతి లేదా పదో తరగతి ఉత్తీర్ణత అవసరం. పునరావాస శిబిరాల్లో లభించే కొన్ని వృత్తి శిక్షణలకు కూడా విద్యార్హతలు లేకపోవడం అడ్డంకిగా మారింది. అందువల్ల విద్య ఒక సర్టిఫికెట్ మాత్రమే కాదు, ఉపాధి అవకాశాలను విస్తరించుకునే సాధనంగా మారింది.ప్రజా గెరిల్లా డాక్టర్ చంపా అనుభవం ఈ వాస్తవాన్ని మరింత స్పష్టంగా చూపిస్తుంది. దశాబ్దాల పాటు ప్రజా వైద్యురాలిగా పనిచేసి, ఆదివాసీ ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించిన ఆమెకు అనుభవం, నైపుణ్యం ఉన్నప్పటికీ, బయట నర్సుగా ప్రజా వైద్య సేవ చేయడానికి అవసరమైన విద్యార్హతలు లేవు. నాయకత్వం ప్రోత్సహించడంతో 2026 ఆగస్టులో పదో తరగతి పరీక్ష రాసి మొదటి శ్రేణిలో ఉత్తీర్ణురాలైంది. ఇప్పుడు పన్నెండో తరగతికి సిద్ధమవుతోంది.తెలంగాణలో లొంగిపోయిన ఛత్తీస్‌గఢ్‌కు చెందిన దూలా కూడా పరీక్ష రాసి రెండో శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు. ప్రస్తుతం దినకూలీగా కుటుంబాన్ని పోషించుకుంటూనే పన్నెండో తరగతికి సిద్ధమవుతున్నాడు. వీరు మాత్రమే కాకుండా మరో ముగ్గురు మావోయిస్టు పార్టీలో ఏరియా కమిటీ మెంబర్ లుగా వేసు,వికాస్, సంతోష్, డివిసి మెంబర్ వీర్ లు సైతం పదవ తరగతి పరీక్షలు రాసి ఉత్తీర్ణులైనారు. వీరి అనుభవాలతో డిసెంబరులో జరిగే పరీక్షలకు మరింత మంది మాజీ మావోయిస్టులు సిద్ధమవుతున్నారు.దాదాపు రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఛత్తీస్‌గఢ్ ఓపెన్ స్కూల్ విధానం ఈ ప్రక్రియకు ఉపయోగకరమైన అవకాశాన్ని కల్పిస్తోంది. కనీస విద్యార్హతలు లేకపోయినా వయస్సు ఉన్నవారు గుర్తింపు ఆధారాలతో పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉంది. వివిధ ప్రభుత్వ అధికారులు ప్రోత్సహించడం, ఉపాధ్యాయులు సహకరించడం కూడా ఈ మార్పుకు అనుకూలమైన పరిణామాలు.విద్య అనేది కేవలం వ్యక్తిగత పురోగతికి ఉపయోగపడే సాధనం కాదు. అది మనిషి శ్రమశక్తి, జ్ఞానం, నైపుణ్యాలను అభివృద్ధి చేసే సామాజిక సాధనం. వర్గ సమాజంలో విద్యా అవకాశాలు సమానంగా అందుబాటులో ఉండవు. పేదరికం, ఆదివాసీ ప్రాంతాల వెనుకబాటుతనం, సామాజిక అసమానతలు, దీర్ఘకాలిక రాజకీయ పరిస్థితులు అనేక మందిని విద్యకు దూరం చేస్తాయి.అందుకే ఉద్యమ జీవితంలో కోల్పోయిన విద్యను తిరిగి సంపాదించుకోవడం వ్యక్తిగత జీవితాన్ని సరిదిద్దుకునే ప్రయత్నంగా మాత్రమే చూడకూడదు. శ్రమ మార్కెట్‌లో తమకు ఉన్న అవకాశాలను విస్తరించుకోవడం, స్వతంత్ర జీవనానికి అవసరమైన సామర్థ్యాలను పెంచుకోవడం, సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని తిరిగి నిర్మించుకోవడం వంటి ప్రక్రియలతో అది ముడిపడి ఉంది.అయితే సర్టిఫికెట్ ఒక్కటే పునరావాసాన్ని సంపూర్ణం చేయదు. విద్యతో పాటు స్థిరమైన ఉపాధి, వృత్తి శిక్షణ, సామాజిక భద్రత, గౌరవప్రదమైన జీవన పరిస్థితులు అవసరం. వ్యక్తి మార్పుతో పాటు అతడు తిరిగి ప్రవేశించే సామాజిక, ఆర్థిక పరిస్థితుల్లోనూ అవకాశాలు ఉండాలి.మాజీ మావోయిస్టుల లేదా ప్రజా గెరిల్లా సభ్యుల వంటి వారి విద్యా ప్రయాణం  ఉద్యమ జీవితం నుంచి కొత్త సామాజిక జీవితంలోకి మారుతున్న ఒక ముఖ్యమైన సంకేతంగా చూడాలి. కోల్పోయిన సంవత్సరాలను వెనక్కి తిప్పలేకపోయినా, మిగిలిన జీవితాన్ని జ్ఞానం, శ్రమ, నైపుణ్యాలతో పునర్నిర్మించుకోవచ్చనే విశ్వాసాన్ని ఈ అనుభవాలు కలిగిస్తున్నాయి.ప్రమోద్ సెప్టెంబర్ 25, 2026







## రైలు ప్రమాద మృతుల కుటుంబాలను పరామర్శించిన కృష్ణదాస్, తిలక్

### మృతదేహాలను కూడా గ్రామాలకు చేర్పించలేని దౌర్భాగ్య ప్రభుత్వం ఇది: కృష్ణదాస్



టెక్కలి మండలం రావివలస సమీపంలో బుధవారం రైలు ఢీకొని మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను వైయస్సార్సీపి శ్రీకాకుళం జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ గారు టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ గారు వైఎస్ఆర్సిపి నాయకులు శుక్రవారం పరామర్శించారు. టెక్కలి మండలం ముఖలింగాపురం పంచాయతీ డమర గ్రామానికి చెందిన జన్ని దిలీప్, గంగువాడ విశాఖరావు తల్లిదండ్రులను మేఘవరం పంచాయతీ చిన్నభీమ్ పురం గ్రామానికి చెందిన జన్ని శరత్ కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబాలకు ధైర్యం చెప్పారు. మృతుల కుటుంబాలను ఓదార్చి విద్యార్థులు మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పేరాడ తిలక్ అందజేసిన 40 వేల రూపాయలను జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ పేరాడ తిలక్ లు1.జన్ని శరత్ కుటుంబానికి 10,000 2.జన్ని దిలీప్ కుటుంబానికి 10000 3.గంగువాడ విశాఖ రావు కుటుంబానికి 100004.తీవ్రంగా గాయపడ్డ గంగువాడ సాల్మన్ రాజు కుటుంబానికి 10000 రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ధర్మాన కృష్ణదాస్, పేరాడ తిలక్ లు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈ కుటుంబాలను పార్టీ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఘటన దురదృష్టకరమని అయితే మృతి చెందిన విద్యార్థుల మృతదేహాలను కనీసం వారి కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు గ్రామానికి అంబులెన్స్ పై చేరవేసే ప్రయత్నం కూడా పోలీసులు గాని వైద్య శాఖ అధికారులు చేయలేదని ప్రస్తుతం ఇటువంటి దౌర్భాగ్య ప్రభుత్వం కొనసాగుతుందని అన్నారు.గిరిజనుల పట్ల తెలుగుదేశం పార్టీ అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి ఇదే నిదర్శనమని అన్నారు. ఇప్పటివరకు ఐటీడీఏ అధికారులు కనీసం పట్టించుకోలేదని ఆరోపించారు. విద్యార్థుల మృతి పట్ల న్యాయ విచారణ జరిపించాలని కోరారు. బాధిత కుటుంబాలకు పక్కా ఇల్లు ప్రభుత్వం నిర్మించి ఇవ్వాలని ఒక్కో విద్యార్థి కుటుంబానికి 25 లక్షల రూపాయలను అందజేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో ఈ ఘటన జరిగితే విద్యార్థులు ప్రాణాలకు అచ్చన్నాయుడు 5 లక్షల రూపాయలు వెలకట్టడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. గిరిజనుల పట్ల అచ్చన్నాయుడుకు కనీస బాధ్యత కూడా లేకుండా వ్యవహరించడం అతని అహంకారానికి నిదర్శనమని తిలక్ ఆరోపించారు. ఈ పరామర్శలో జడ్పిటిసి సభ్యురాలు దువ్వాడ వాణి, ఎంపీపీ ఆట్ల సరోజినమ్మ, సర్పంచ్ బి రాకేష్, ఎంపిటిసి జన్ని చంద్రరావు,  టెక్కలి నియోజకవర్గానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతరం
శనివారం
26/09/2026



**పూర్తి స్థాయి క్రికెట్ జట్ల (FM Teams) నుంచి T20Iలలో అత్యంత వేగవంతమైన శతకాలు:**

30 బంతుల్లో - అభిషేక్ శర్మ (భారత్) vs అఫ్గానిస్తాన్, ఢిల్లీ, 2026

33 బంతుల్లో - సికందర్ రజా (జింబాబ్వే) vs గాంబియా, నైరోబి (రుఅరాక), 2024

33 బంతుల్లో - ఫిన్ అలెన్ (దక్షిణాఫ్రికా) vs న్యూజిలాండ్, కోల్‌కతా, 2026

35 బంతుల్లో - డేవిడ్ మిల్లర్ (దక్షిణాఫ్రికా) vs బంగ్లాదేశ్, పోచెఫ్‌స్ట్రూమ్, 2017



**6 నెలలు.. 23 వన్డేలు**

**వరల్డ్ కప్ వేట కోసం టీమిండియా భారీ షెడ్యూల్!**

- 3 వన్డేలు వర్సెస్ ఆఫ్ఘనిస్తాన్ (సొంతగడ్డపై)
- 3 వన్డేలు వర్సెస్ ఇంగ్లాండ్ (విదేశంలో)



## రాజశేఖర్ కుటుంబంలో సుభవార్త...

## పెళ్లి చేసుకున్న శివాని

ఈ నెల 29న శివాని, రాజశేఖర్ గారి పెద్ద కుమారుడు గారితో కలిసి జీవితంలో కేత్త అధ్యాయాన్ని ప్రారంభించనున్నారు. వీరిద్దరి నిశ్చితార్థం జూన్ 63న రాజశేఖర్ గారి ఇంట్లోనే సన్నిహితుల సమక్షంలో ఎంతో ఆత్మీయంగా జరిగింది.

రాజశేఖర్ గారు తన కుమారుడు, కోడలపై గర్వంగా ఉన్నారు. మంచి విలువలు, ఆలోచనలు కలిగిన శివాని కుటుంబంలోకి రాబోతుండటం తమకు సంతోషంగా ఉందని తెలిపారు. శివాని కూడా ఈ కుటుంబంలో కలిసిపోతానని, అందరి ఆశీస్సులతో అందమైన అనుబంధాన్ని కొనిసాగిస్తానని చెప్పారు.

శివాని – రాజశేఖర్ కుటుంబానికి హృదయపూర్వక శుభాకాంక్షలు.



తెలుగులో ముద్దుల మావయ్య, ముత్యమంత ముద్దు, పోలీస్ భార్య, సింహాద్రి, బన్నీ మొదలైన సినిమాల్లో నటించిన ప్రముఖ హీరోయిన్ సీత 1990లో నిర్మాత, దర్శకుడు, నటుడు అయిన పార్తీబన్ ను పెళ్లి చేసుకుంది. వీరికి ఇద్దరు కుమార్తెలు సంతానం. ఒక కుమారుడిని దత్తత తీసుకున్నారు.అయితే 2001లో వారు విడాకులు తీసుకున్నారు. అప్పటినుంచి పార్తీబన్ ఒంటరిగానే ఉంటున్నాడు. కానీ సీత మరొకరిని పెళ్లి చేసుకున్న తర్వాత అతనికి కూడా విడాకులు ఇచ్చేసింది.



### వెంకటేష్ కు మూడు తరాల పాత్రల్లో రజిత

చిన్నరాయుడు (1992)చిత్రం లో ఆమె వెంకటేష్ మేనకోడలుగా నటించారు సూర్యవంశం (1997) లో రజిత వెంకటేష్ వదిన గా నటించారు సంక్రాంతికి వస్తున్నాం చిత్రం లో ఆమె ఆయనకు అత్తగా నటించారు

ఫాలో చేయండి, ఇంకా ప్రత్యేక కంటెంట్ కోసం మా మెంబర్షిప్‌లో చేరండి

## చిన్నారి ఆరోగ్యానికి పోషకాల రక్ష!

పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే మొదట వారికి కావాల్సింది రోగనిరోధకతే. దీన్ని సొంతం చేసుకోవాలంటే పోషకాలున్న ఆహారం అందించాలి. మరి ఆ పదార్థాలేంటో తెలుసుకుందామా!



**బాదం:** వీటిలో మాంగనీస్, విటమిన్-ఇ, ఇతర పోషకాలు మెండుగా ఉంటాయి. కాబట్టి రోజూ గుప్పెడు బాదం గింజలను చిన్నారులకు పెట్టండి.

**పెరుగు:** దీని ద్వారా చిన్నారికి పొటాషియం, మెగ్నీషియంలతోపాటు ఎముకలు దృఢంగా మారడానికి అవసరమయ్యే క్యాల్షియం కూడా లభిస్తుంది. కాబట్టి రోజూ రెండు పూటలా కప్పు పెరుగు తీసుకునేలా చూడండి.

**చేపలు:** వీటిలో శరీరానికి మేలు చేసే ఒమెగా త్రీ ఫ్యాటీ ఆమ్లాలుంటాయి. ఇవి మెదడు ఎదుగుదలకు తోడ్పడటమే కాకుండా ఇన్‌ఫెక్షన్లు రాకుండా అడ్డుకుంటాయి. వ్యాధి నిరోధకతనూ పెంచుతాయి. పిల్లలకు నచ్చేలా ముళ్లు లేకుండా కట్‌లెట్ మాదిరిగా చేసిస్తే ఇష్టంగా తింటారు.



**గుడ్లు:** వీటి ద్వారా మనకు విటమిన్-డితోపాటు మరెన్నో పోషకాలు లభిస్తాయి. గుడ్డును ఉడికించి తీసుకుంటే సంపూర్ణ పోషకాలు అందుతాయి.

**పాలకూర:** దీనిలోని విటమిన్లు, మినరల్స్ కావాల్సిన శక్తిని అందించడంతోపాటు రోగ నిరోధకతను పెంపొందిస్తాయి. దీంట్లో విటమిన్-ఎ, సి, ఇ, కె ఉంటాయి.




ఫొలేట్, మాంగనీస్, జింక్, సెలీనియం, ఇనుము లభిస్తాయి. దీన్ని కూర, స్మూదీ, ఆమ్లెట్.. ఇలా రకరకాలుగా తీసుకోవచ్చు.



**గింజలు:** గుమ్మడి, పొద్దుతిరుగుడు, అవిసె గింజలు చిన్నారుల్లో వ్యాధి నిరోధకతను పెంచుతాయి. వీటిలో విటమిన్-ఇ, జింక్, ఒమెగా-3 ఫ్యాటీ ఆమ్లాలు ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీని పెంచడంలో ముందుంటాయి.



**చిలగడ దుంపలు:** వీటిలో బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది తెల్ల రక్తకణాల తయారీకి దోహదపడుతుంది. ఇవి రోగకారక కణాలను చంపేస్తాయి. ఈ దుంపలో విటమిన్-సి కూడా ఎక్కువ మొత్తంలోనే ఉంటుంది.

## తినండి తరచు.. ఉండండి ఆరోగ్యంగా..

**వీటిని తప్పనిసరిగా తినాలి**




- వారానికి కనీసం మూడు నాలుగుసార్లు ఆకు కూరలు తినాలి.
- ఉడకబెట్టిన సెనగలు, వేరు సెనగలు, అల్సందలు.. మొదలైనవాటిని వారానికి రెండుమూడు సార్లు స్నాక్‌లా పెట్టడం మంచిది.
- వారానికి మూడు నాలుగుసార్లు తెల్ల నువ్వుల ఉండలు, పల్లీ ఉండలు, సున్నుండలు కచ్చితంగా తినాలి (బెల్లంతో తయారైనవి మాత్రమే)
- ఆయా కాలాలలో దొరికే పండ్లను వారానికి రెండుమూడు సార్లు తప్పనిసరిగా తినాలి.